విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 2, మార్చి 2024

కాంగ్రెస్ వామపక్షాల విజయం తథ్యం,,

-న్యాయసాధన ఎన్నికల సభ విజయవంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

– టీడీపీ, వైసీపీలతో రాష్ట్ర ప్రజల్లో విసుగు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కూటమి గెలుపు తథ్యమని ఆ పార్టీల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొడపాటి రామానాయుడు, సిపిఎం పార్టీ నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, విరుపాక్షి మాట్లాడుతూ అనంతపురంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయసాధన ఎన్నికల శంఖారావం సభ పెద్దఎత్తున విజయ వంతమైందని, ఈ సభ కాంగ్రెస్, వామపక్ష పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి పార్టీలతో ప్రజలు విసిగి చెందారని కాంగ్రెస్, వామపక్ష పార్టీలు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నా రని తెలిపారు 2024 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో త్రిముఖ పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హెూదా తేవడంలో టీడీపీ, వైసీపీ పార్టీలు రెండు కూడా విఫలమయ్యాయి అన్నారు. ఐదేళ్లు చంద్రబాబు, మరో ఐదేళ్లు జగన్మోహన్‌రెడ్డి ఇద్దరు కూడా ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని హెూదా ఇవ్వకపోవడంతో పరిశ్రమలు రాలేదని దీంతో నిరుద్యోగం పెరిగిందని ఈ అంశాలు అన్నింటినీ కూడా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఆర్థికంగా వెనకబడిన ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా రూ.500లకు గ్యాస్ సిలిండరు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రణాళిక తయారీ చివరి దశలో ఉందని త్వరలోనే ప్రణాళికను విడుదల చేయనున్నట్లు తెలిపారు. న్యాయ సాధన సభ విజయవతం చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, ఆ పార్టీ నాయకులు శ్రీకాంత్ వర్మ, చెన్నప్ప, లింగన్న, సుంకన్న పాల్గొన్నారు.

చదువులకు కొండంత అండ

- ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా జిల్లాలో 40,600 మంది విద్యార్థులకు లబ్ధి
- 36,260 మంది తల్లుల ఖాతాల్లో రూ.29.08 కోట్లు జమ : కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కృష్ణా జిల్లా పామర్రు నుంచి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్‌ను కృష్ణా జిల్లా పామర్రు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్ పర్సన్ రిజ్వాన్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ మేదా రామలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఏడీ రామసుబ్బారెడ్డి, ఆయా శాఖల అధికారులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికానికి సంబంధించి 40 వేల 6 మంది విద్యార్థులకు సంబంధించి 36,260 మంది తల్లులకు రూ.29.08 కోట్లు ఖాతాల్లో జమైందన్నారు.

ఎస్‌సి సంక్షేమం కింద 7,104 మంది విద్యార్థులు ఉండగా, 6,440 మంది తల్లుల ఖాతాల్లో రూ.4.69 కోట్లు, ఎస్‌టి సంక్షేమం కింద 1,635 మంది విద్యార్థులకు గాను 1,454 మంది తల్లులకు రూ.1.15 కోట్లు, బీసీ సంక్షేమం కింద 19,968 మంది విద్యార్థులు ఉండగా, 17,957 మంది తల్లులకు రూ.13.94 కోట్లు, కాపు సంక్షేమం కింద 2,298 మంది విద్యార్థులు ఉండగా, 2,170 మంది తల్లులకు రూ.1.84 కోట్లు, ఈబీసీ కింద 4,987 మంది విద్యార్థులు ఉండగా, 3,561 మంది తల్లులకు రూ.4.69 కోట్ల లబ్ధి కలిగిందని చెప్పారు.

ముస్లిం మైనారిటీ 3,907 మంది విద్యార్థులకు గాను 3,561 మంది తల్లుల ఖాతాల్లో రూ.2.70 కోట్లు జమైందన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కింద 107 మంది విద్యార్థులు ఉండగా, 96 మంది తల్లుల ఖాతాలకు 0.07 లక్షల రూపాయల లబ్ధి కలగడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన ఫీజు రీయింబర్స్మెంట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ..

ప్రతిజ్ఞ చేయిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

విశాలాంధ్ర -రాయదుర్గం: ఓటు హక్కు నమోదు సద్వినియోగం పై జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కేటీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గౌరవాధ్యక్షుడు నాదల్ మాట్లాడుతూ మతం, జాతీ, కులం, వర్గం, భాష, తారతమ్యాలు లేకుండా ఎటువంటి ఒత్తిడిలు,బంధు ప్రీతికి, ప్రలోభాలకు, ప్రభావితం కాకుండా నిర్భయం గా ఓటు వేస్తామని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యా నికి ఆయుధం ఓటే పునాది అని ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని విద్యార్థులకు సూచించారు. 18 సంవత్స రాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పిం చిందని, అర్హులందరు ఓటు హక్కును సద్వినియోగం, చేసుకోవాలని, తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థినులు, స్వచ్ఛంద సంస్థల నిర్వా హకులు కళాశాల సిబ్బందితో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.

వడ్డీ మినహాయింపు మా పరిధిలో లేదు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఎవరికీ వడ్డీలో మినహాయింపు ఇచ్చే పరిస్థితి లేదని ఖాతాదారులు అందరు కూడా గమనించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని ఉరవకొండ టౌన్ బ్యాంక్ పాలకవర్గం సభ్యులు తెలిపారు. శుక్రవారం పాలకవర్గ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ 3 నుంచి 8వ తేదీ వరకు కూడా ఆర్బిఐ ఇద్దరు అధికారులు ఉరవకొండ టౌన్ బ్యాంకుకు వచ్చి ఇంటి మీద తీసుకున్న రుణాలు, బంగారు, ఇతర రుణాలకు సంబంధించి ఎవరు ఎంత అప్పు ఉన్నారు.. అందుకు సంబంధించిన వడ్డీ ఎంత మాత్రం అయింది తదితర అనేక అంశాలు అన్నింటినీ కూలంకుశంగా పరి శీలించి నమోదు చేసుకోవడం జరిగిందని ప్రస్తుతం రుణాలు చెల్లించే ఖాతాదారులకు సంబంధించి వడ్డీలో మినహాయింపు ఇచ్చే అవకాశం ఉరవకొండ టౌన్ బ్యాంకు పాలకవర్గానికి లేదని తెలిపారు. ప్రస్తుతం బ్యాంకు లావాదేవీలు కు సంబంధించి మొత్తం వ్యవహారాలు ఆర్బిఐ పరిధిలో ఉన్నాయన్నారు.

నాక్‌లో జేఎన్‌టీయూఏకి ఏ గ్రేడ్

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాల యానికి నాక్‌లో ఏ గ్రేడ్ సాధించినట్లు పరిపాలన భవనంలోని సెమినార్ హాల్లో పాత్రికేయుల సమావేశంలో వీసి జివిఆర్ శ్రీనివాస్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య సి . శశిధర్ పేర్కొన్నారు. నాక్‌లో విజయం సాధించడానికి బోధన, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థుల సహకారంతోనే విజయాన్ని సాధించామన్నారు. విద్యా విధానంలో నూతన సంస్కరణలు, సాంకేతిక విద్య ప్రమాణాలు, పరి శోధాత్మక అధ్యయనం, విద్యార్థులకు ఉపాధి కల్పన అందిస్తూ ప్రగతి వెలు గులను అందిస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు అంతర్జా తీయ స్థాయిలో సమాజ అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తున్నారు అన్నారు. ప్రతి విద్యార్థుల కలల స్వప్నాన్ని సాకారం చేయడమే గమ్య సాధన అన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 106మంది హాజరుకావాల్సి ఉండగా 103 హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరు అయ్యారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్సై గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్‌లోని ప్రభుత్వ జూని యర్ కళాశా లలో ఇంటర్ పరీక్షలను ప్రారంభించారు. మొదటిరోజు తెలుగు, హిందీ సబ్జెక్టు పరీక్షలు నిర్వహించారు. 287 మంది హాజరు కావాల్సి ఉండగా 24 మంది గైరాజరై 263 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఆంజనేయులు తెలిపారు. డిపార్ట్మెం టల్ అధికారి వెంకటేశులు నేతృత్వంలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సిట్టింగ్ స్క్వాడ్ వెంకటేశులు పరీక్షలను పరిశీలించారు.

పెన్ స్టేట్ యూనివర్సిటీ అమెరికా ప్రతినిధులతో ఉపకులపతి భేటీ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ వీసీ చాంబర్‌లో పెన్ స్టేట్ యూనివర్సిటీ అమెరికా ప్రతి నిధులు ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు భేటీ అయ్యారు. ఉపకులపతి డిగ్రీ ప్రోగ్రాం, పరిశోధన సహకారం, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ వంటి అంశాలపై చర్చించారని తెలిపారు. అనంతరం జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళా శాలను సందర్శించారు. కార్యక్రమంలో పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ హమీద్ అన్సార్, డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ సాయిరామ్, డాక్టర్ టాడ్ క్లార్క్, టి.వి.రెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్, డైరెక్టర్ ఆచార్య పి.సుజాత, ఆచార్య వి.సుమలత, ఆచార్య ఇ.కేశవ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్య నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ కాంతి పాల్గొన్నారు.

దళిత విద్యార్థి సుమేశ్ హంతకులను కఠినంగా శిక్షించాలి

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మీనుగ మురళి

విశాలాంధ్ర-కూడేరు: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సిలైబారా. గ్రామం.. రామ్ పూర్ లోని ఒక పార్కువద్ద అంబేద్కర్ బొమ్మను పెడుతున్న సందర్భంలో ఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో 10వ తరగతి పరీక్ష రాసి ఇంటికి వెళుతున్న దళిత విద్యార్థి అయిన సుమేష్(17) ను పోలీసులు కాల్చి చంపారు. కాల్ చేసి చంపిన వారిని అరెస్టు చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహము. వద్ద నిరశన తెలిపారు. ఈసందర్భంగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మీనుగమురళి మాట్లాడుతూ మృతుడు సుమేష్ మృతికి సంబంధించిన సాక్షాలను తారుమారు చేసేందుకు సుమేశ్ భౌతికకాయాన్ని వెంటనే పూడ్చి పెట్టారన్నారు. హత్రాస్ లో కూడా గతంలో ఇదే విధంగా పోలీసులు వ్యవహరించారన్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాజుల వాసు మైనార్టీ అధ్యక్షులు శర్మ వలి, రాష్ట్ర ఎస్సీ సెక్రెటరీ కవిత ఎస్ ఎస్ యు రాష్ట్ర నాయకులు సాయి కుమార్, మహిళా విభాగం నాయకురాలు పోలక్క అలివేలమ్మ, నిరసనలు చేపట్టారు. కాంగ్రెస పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు సాకే సైలజానాథ్, జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని క్రిష్ణాపురం గ్రామానికి 20కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. టీడీపీ మాజీ కన్వీనర్ చలపతి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన కార్యకర్తలు టీడీపీ లోకి చేరారు. టీడీపీ పోలిట్ బ్యూరో, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంద్, చిన్న ఎర్రిస్వామి, లక్ష్మిరెడ్డి, దివాకర్, గోవిందు, సన్నరెడ్డి, తదితరులు వైసీపీ నుండి టిడిపిలోకి చేరారు. అనంతరం కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మహిళలు యువత కోరుకుంటున్నారని తెలిపారు.

కుక్కల దాడితో పలువురికి తీవగాయాలు

విశాలాంధ్ర- పుట్లూరు: అరకటవేముల గ్రామంలో వ్యాపారం నిమిత్తం వచ్చిన ఐదుగురిపై కుక్క దాడి చేసింది. అందులో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి గతంలో కూడా ఈ గ్రామంలో కుక్కలు, కోతులు దాడి చేశాయని. ఇప్పటినుంచైనా కుక్కలు, కోతులు నుంచి గ్రామంలోని వృద్ధులను పిల్లలను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయంలో వినతిపత్రం అంద జేశారు. సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ అరకటవేములలో కుక్కలు, కోతుల ధాటికి వృద్ధు లు బయటికి రావాలన్నా పిల్లలను స్కూలుకు పంపియ్యాలన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఓబుళపతి, పెద్ద కొండయ్య, ఆదిశేషు, ఆదెన్న, గురపరెడ్డి, గండి ఆంజనేయ, కుక్కకాటుకు గురైన అంజనమ్మ, అంకాలమ్మ, సౌజన్య, నాగ మునయ్య వెంకటరాముడు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ..

విశాలాంధ్ర-ఉరవకొండ : చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ఉరవ కొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం విడపనకల్లు మండల కేంద్రంలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్ల వైసిపి అసమర్ధపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా వెనుకబడిపోయిందని. ఏపీ అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీనిఎన్నికల్లో ఓడించాలన్నారు.

రూ.18 లక్షలతో పైపులైన్ పనులకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం తట్రకల్లు, ఎన్ఎన్‌పి తాండా గ్రామాల్లో రూ.18 లక్షల జెడ్పి నిధులతో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులకు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వైసీపీ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చేయడమే లక్ష్యమని, ఆ దిశగా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు.

దోపిడీ పాలనను పక్కదోవ పట్టించడానికే..

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై ఎమ్మెల్యే ఆరోపణలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: దోపిడీ పాలనను పక్కదోవ పట్టించడానికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని ఆత్మకూరు టీడీపీ మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, వాల్మీకి సాధికార కమిటీ ఉపాధ్యక్షులు సాకే బ్రహ్మ అన్నారు. తమ అధినేత చంద్రబాబు సర్వేలు చేసి మంచివారికే టికెట్లు ఇస్తున్నారని, ఎన్నికల్లో జెడ్పీటీసీ ఎంపీపీ ఇతర పదవులు ఎంతకు అమ్ముకున్నావో ప్రజలకు తెలుసు నన్నారు. దుర్మార్గుడు, దోపిడీ దారుడు, దొంగల ముఠా అధ్యక్షుడు అని ప్రజలకు తెలుసని.. కొత్తగా దుర్మార్గుడు అని కొత్తగా చిత్రీకరించాల్సిన అవసరం మాకు లేదన్నారు. 2019 ఎన్నికల ముందు నేను ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న సొంత ఇల్లు కూడా అమ్ముకున్నానని ప్రజలను నమ్మబలికి ఇప్పుడు ముందు నుంచి శ్రీమంతులం అని ప్రచారాలు చేసుకుంటే నియోజక వర్గ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే పదవిని అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.వందల కోట్లు సంపాదించు కోవడమే కాకుండా సొంత గ్రామంలో ఉన్న చెరువుకు సంబంధించిన భూమిని కూడా దాదాపు 45 ఎకరాలు మీ కుటుంబ సభ్యుల పేర్లతో 1బీ, అడంగల్ వెబ్ ల్యాండ్‌లో ఎక్కించుకోలేదా అని ప్రశ్నించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

లింగదహాల్‌లో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని లింగద హాల్ గ్రామం లో శుక్రవారం వైద్యాధికారులు కుమార్ రాజ,గీత భార్గవి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, దోమలు నియంత్రణపై, ప్రజ లకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. "దోమలు పుట్ట కూడదు, కుట్టకూడదు "అన్న నినాదంతో ఇండ్ల పరిసరాలలో నీరు నిల్వలేకుండా చూడాలని, ప్రతి నీటిబొట్టు భూమిలో ఇంకేవిధంగా చర్యలు తీసుకోవాలని, వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని,కిటికీలకు వైర్ మేష్ వేయించు కోవాలని, దోమతెరలు వాడాలని, విద్యార్థులతో ర్యాలీ ద్వారా తెలియ జేశారు. అబైట్, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో పాటశాల ప్రాధా నోపాధ్యులు లత, నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు, వెంకట రమణ, ఎర్రమ్మ, ఆశలు గంగమ్మ, మంజుల పాల్గొన్నారు.

ప్రపంచ గమ్యాన్ని మార్చేది ఇంజనీరింగ్ విద్యార్థులే..

జెన్‌టీయూ వీసి జి.వి.ఆర్. శ్రీనివాస రావు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసి, కళాశాల చైర్మన్

విశాలాంధ్ర-జెఎన్‌యూఏ: ప్రపంచ గమ్యాన్ని మార్చేది ఇంజనీరింగ్ విద్యార్థులే అని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వీసి జి.వి.ఆర్. శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలు ,కళాశాల చైర్మన్ ఎం. అనంత రాముడు పుట్టినరోజు పురస్కరించుకొని వీసి, ఐఆర్‌ఎస్ నరసింహప్ప, కుటుంబ సభ్యులు, కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో కేక్ కట్ చేసి గణమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ.. రైతు కుటుంబంలో పుట్టి అంచలం చలగా ఎదిగి పండ్ల తోటల పెంపకంలో ఘన విజయం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు.సామాజిక బాధ్యతలను అలవరచుకొని వంద మందిలో ఒక్కరిగా కాకుండా వంద మందికి ఒక్కడిగా, వ్యవస్థాపకులుగా ఎదగాలని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ ఏం.అనంత రాముడు మాట్లాడుతూ.. విద్యార్థుల కలల స్వప్నాన్ని నెరవేరుస్తూ.. ఉజ్వల భవితకి కళాశాల నిరంతరం కృషి చేస్తూ ఉందన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగాలు సాధించి విజయ శిఖరాలను అధిరోహించడం పట్ల నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. డైరెక్టర్ రమేష్ నాయుడు .. నూతన విద్యా విధానం, సాంకేతిక పురోగతి, నైపుణ్య ప్రమాణాలను, పోటీ ప్రపంచం తగ్గట్టుగా విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నామన్నారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో .ప్రిన్సిపల్ డా.డా ఎం.మూర్తి, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా.ఎం.సురేంద్ర నాయుడు, విభాగాధిపతులు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ ఆర్డిటి కాలనీ లోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులతో శుక్రవారం మార్చ్ 3వ తేదీ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 0-5 వయస్సు పిల్లలకు నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శరణప్ప, వైద్య సిబ్బంది జైనాబి, నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా వర్కర్లు ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మి పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

- ఎలాంటి లోటుపాట్లు తలెత్తరాదు.. కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురంలోని ఎస్.ఎస్.బి. ఎన్ జూనియర్ కళాశాలలో, కెఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. మొత్తం మొదటి, రెండవ సంవత్సరం కలిపి 41,556 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిఈఓ వెంకట రమణనాయక్ పాల్గొన్నారు.

పౌష్టికాహార భద్రతకు పెద్దపీట

- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాగిపిండిని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ఎం.గౌతమి

రాగి పిండిని పంపిణీ చేస్తున్న కలెక్టర్ గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: పౌష్టికాహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం సూర్యనగర్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థలో రాగిపిండి పంపిణీని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పౌష్టికా హారం అందించాలన్న లక్ష్యంతో పౌష్టికమైన బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, ఫోర్టిఫైడ్ గోధుమపిండి సరఫరా చేయబడు తోందన్నారు. రాగులకు వినియోగదారుల్లో మంచి డిమాండ్ ఉందని, ప్రభుత్వం రాగి పిండి ప్యాకెట్ల రూపంలో 11 రూపాయలకే అందుబాటు లోకి తెస్తోందని, రాగులను ప్రాసెసింగ్ చేసి పిండి ఆడించి ప్యాకింగ్, రవాణా చేసేందుకు అయ్యే ఖర్చులను మాత్రమే రేటుగా నిర్ధారించా రన్నారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రభుత్వం రెగ్యులర్ పిడిఎస్ కింద ఉన్న బియ్యం కార్డుదారులం దరికీ ఒక కేజీ బియ్యానికి బదులుగా రాగి పిండిని కిలో 11 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో రాగిపిండి రూ.40లుపై పలుకుతుండగా, ప్రభుత్వం లబ్ధి దారులకు 11 రూపాయలకే పంపిణీ చేయనుందన్నారు. రాగి పిండి వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. జిల్లాకు 6,67,268 కేజీల రాగి పిండిని కేటాయించడం జరిగిందని, అనంతపురం అర్బన్ మండలా నికి 58,356 కేజీలు, అనంతపురం రూరల్ మండలానికి 41,842 కేజీల రాగి పిండిని కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఎస్‌ఓ శోభారాణి, సిఎస్డిటి దుర్గాప్రసాద్, కార్డుదారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 2, మార్చి 2024

సజావుగా ఇంటర్ మొదటిరోజు పరీక్షలు

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలోని శీతి రెడ్డి పల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షలు మొదటిరోజు ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ పరీక్షలు సజావుగా జరిగాయి. మొత్తం 124 మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారని, సీసీ కెమెరాల నిఘాలో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్, డిపార్టుమెంటల్ అధికారి శశికళ తెలిపారు.

విశాలాంధ్ర-అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలు కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి.శుక్రవారం నుంచి ప్రారంభమైన పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు జరగనున్నాయి. మొదటి రోజు తెలుగుతో పాటు ఒకేషనల్ జిఎఫ్‌సి పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చీఫ్ సూపరింటెండెంట్ జాఫర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి అగళి మోడల్ కాలేజ్,అగళి కేజీబీవీ, రొళ్ళ కేజీబీవీ, రోళ్ళమురళి కాలేజ్, ఆగళి గుప్తా కాలేజ్ నుంచి163 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 157 మంది హాజరైనారని ఆరుగురు గైర్హజర్ అయినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందస్తు సిద్ధం కావాలి..

● సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎస్పీ

అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది సన్నద్ధం కావాలని జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి సూచించారు.. శుక్రవారం జిల్లాలోని సమసాత్మక పోలింగ్ కేంద్రాలైన సికేపల్లి, కుంటిమద్ది, రామగిరి, నాగసముద్రం, పోలేపల్లి, నసనకోట భానుకోట, కనగానపల్లి, పోలింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రతా చర్యలు గురించి పోలీస్ అధికారులకు, రెవిన్యూ అధికారులకు పలు సూచనలు చేస్తున్నామన్నారు. క్రిటికల్ (క్లిష్టతర / సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సైలు ఉన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని ప్రతి ఇంటకీ నవవరత్నాల పేరిటన వచ్చిన సంక్షేమ పథకాలన్నీ విధిగా అందించామని శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ మెజార్టీ నే లక్ష్యంగా చేసుకొని అందరూ బాధ్యతగా, సమన్వయంతో పనిచేసే జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏ రాష్ట్రం చేపట్టని సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని, ప్రతి బూత్ కమిటీ సభ్యులు గ్రామస్థాయి నాయకులు వైఎస్‌ఆర్సిపి అనుబంధ సంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు కూడా చేయని అభివృద్ధి పనులను తాను చేసి చూపించానని తెలిపారు. నియోజకవర్గంలో రూ.5,677 కోట్లతో అభివృద్ధి పనులు చేశానని, 1,04,305 కుటుంబాలు ఉంటే వాటిలో 97,244 కుటుంబాలకు అంటే 93 శాతం వరకు ఇళ్లకు రూ.3,024 కోట్లను సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి అందజేయడం జరిగిందన్నారు. సంక్షేమము అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు. కార్యక్రమానికి వందలాదిమంది బూత్ కమిటీ సభ్యులుపాల్గొన్నారు..

సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

- చీఫ్ సూపరింటెండెంట్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని ఆరు పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించామని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు. జిల్లా అధికారులు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులను, ప్రాథమిక వైద్య కిట్లులను సిద్ధం చేశారు. ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, సాయి కృప జూనియర్ కళాశాల, సీతారామయ్య జూనియర్ కళాశాల, వాసవి జూనియర్ కళాశాల, మోడల్ జూనియర్ కళాశాలలో నిర్వహించబడ్డాయి. జిల్లా అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేవారు. ఆరు పరీక్ష కేంద్రాలలో 1927 మంది పరీక్షలకు హాజరుకాగా, అందులో 28 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసింది శూన్యం....

విశాలాంధ్ర-ధర్మవరం: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మోసం చేశారని, అభివృద్ధి శూన్యము అని పరిటాల శ్రీరామ్ సతీమణి జ్ఞాన తెలిపారు. ఈ సందర్భంగా వారు కొత్తపేటలోని 38వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆ పథకం లబ్ది వివరణ ఇస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. జ్ఞాన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను పెద్దఎత్తున మోసం చేసిందని వారు మండిపడ్డారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు ముత్తుకూరు బీబీ, మాదన మహేశ్వరి, భీమనేని గీతా వాణి, స్వర్ణకుమారి, మున్ని, బాలు నాగరత్న, శారద, సునంద, మీనాక్షమ్మ, మాలతి, వహీదా, సమీం పాల్గొన్నారు.

ఇనుపతీర్లు, వాకిళ్లు విరాళం

- ఆశ్రమ నిర్వాహకులు సత్య నిర్ధారన్

దాత గంగరాజు

విశాలాంధ్ర-ధర్మవరం : నియోజకవర్గంలోని బత్తలపల్లిలో గల వైద్య ఆశ్రమానికి గంగరాజు అనే దాత రూ.70 వేల విలువ చేసే ఈనుప తీర్లు, వాకిళ్లు అం దజేశారు. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ధర్మవరం కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం దాతకు సత్య నిర్ధారణ శివయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బత్తలపల్లిలో తాత్కాలిక నిర్మాణంలో ఉన్న ఫెర్రర్ సత్యసాయి బాబా వైద్య ఆశ్రమానికి దాతలు సహకరించడం ఎంతో శుభదాయకమని తెలిపారు. ఆశ్రమ నిర్మాణం పూర్తయితే వృద్ధులకు అనాథలకు ఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తామని తెలిపారు.

వైసీపీ పాలనకు మంగళం పాడుదాం

- టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- టీటీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ

నాయకులతో టీడీపీ అభ్యర్థి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమందేపల్లి మండలం పరిగి మండలానికి చెందిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన తెదేపా జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నియోజకవర్గం ప్రశాంతమైన వాతావరణం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని సవితమ్మ అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పాలనకు మంగళం పాడేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రజలంతా ఒకటే నినాదంతో టీడీపీ జనసేన పార్టీలో ఉమ్మడి అభ్యర్థుల ఓట్లువేసి గెలిపించాలని కోరారు. మంచి విజన్ ఉన్న నాయుకుడు చంద్రబాబుని అందుకే వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి, మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చేద్దామని పిలుపునిచ్చిన తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ కుమార్ రాష్ట్ర చేనేత విభాగం సభ్యులు ఎర్రి స్వామి, నియోజకవర్గ నాయకులు రాజేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి శివ, సోమందేపల్లి, పరిగి, మండలాలకు చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

వేదమంత్రాల నడుమ పల్లకీ సేవ వేడుకలు..

చౌడేశ్వరీ దేవి ఆలయ అభివృద్ధి సంఘం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్శాంత కళ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని పల్లకి సేవలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో, ఆలయ ఆవరణంలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ల అశ్వత్త నారాయణ కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) మాట్లాడుతూ అమ్మవారికి ఇష్టమైన రోజు శుక్రవారం రోజున అర్చకులచే వివిధ పూజలతో వేదమంత్రాల మంగళ వాయిద్యాలు నడుమ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇప్పటికే ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరంలో ఉచిత వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల అనాధలకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు 200 రూపాయలు చొప్పున 150 మందికి దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న దాతలతోనే ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక..

ప్రిన్సిపాల్ డాక్టర్. ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయి కబాడీ సీనియర్ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పి.శ్రీనివాసులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్-కె.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మా కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఫిబ్రవరి 29వ తేదీన బద్దలపల్లి ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించినటువంటి ఉమ్మడి అనంతపురం జిల్లా సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థి ఈనెల 8వ తేదీ నుంచి పదవ తేదీ వరకు నెల్లూరులోని కొవ్వూరులో జరిగే 71వ అంతరాష్ట్ర సీనియర్ కబాడీ పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన శ్రీనివాసులును ప్రిన్సిపాల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనందు, అధ్యాపకులు చిట్టెమ్మ, శమీవుల్లా, కిరణ్‌కుమార్, గోపాల్ నాయక్, భువనేశ్వరి, స్వామి, పుష్పావతి, సౌజన్య లక్ష్మి అభినందనలు తెలిపారు.

వైసీపీ హయాంలోనే పేదలకు పెద్దపీట

విశాలాంధ్ర-గోరంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే పేదలకు పెద్దపీట వేయడంతో పాటు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే తక్కుతుందని మంత్రి ఉష్శ్రీ చరణ్ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గోరంట్ల మండలంలోని కసిరెడ్డిపల్లి హరిజనవాడ అంబేద్కర్ కాలనీ తిప్పరాజుపల్లి జగనన్న కాలనీలు తదితర ప్రాంతాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, గడపగడపకు తిరిగి ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏ ముఖ్య మంత్రి ఐదేళ్ల కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేశారని ప్రతి ఒక్కరూ మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్,జడ్పీకో ఆప్షన్ దాక్టర్ భాషా, వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు రఘురామిరెడ్డి, పద్మనాభరెడ్డి, మాజీ సింగిల్ ఉండే అధ్యక్షులు గంపల రమణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బార్, మండల సచివాలయం కన్వీనర్ సమరసింహా రెడ్డి, సర్పంచులు శివానంద పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు మానవతా విలువలు పెంచుతాయి..

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నజీర్

విశాలాంధ్ర-ధర్మవరం: సేవా కార్యక్రమాలు మానవతా విలువలను పెంచుతాయని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్, శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా పంపిణీ చేశామని శ్రీ సత్యసాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ భోజన పంపిణీ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ప్రత్యేకంగా స్వీట్ లను కూడా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ భర్త వెంకట స్వామి వారి సహాయ సహకారాలతో నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని, కృతజ్ఞతలు తెలియజేశారు. కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారంతో చేస్తున్నందుకు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఆసక్తిగల దాతలు ఎవరైనా ఉంటే సెల్ నెంబర్ 9966047044 గానీ 903044065కు గానీ సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ రోగులకు వరంగా మారిందని, సుదీర ప్రాంతాల నుండి వచ్చు పేదలకు ఈ భోజన పంపిణీ వారిని ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని తెలిపారు. తదుపరి ఆసుపత్రి వైద్యులు నర్సులు, సిబ్బంది తరపున సూపరింటెండెంట్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

దాన గుణాన్ని అందరూ అలవర్చుకోవాలి...

విశాలాంధ్ర-ధర్మవరం: దానం అనే గుణాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి సుప్రియ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శివానగర్ లోని బచ్చు నాగంపల్లి శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ఈనెల 8వ తేదీన జరగబోవు కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమానికి తన వంతుగా ఒక లక్ష రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ వారికి ఎమ్మెల్యే సతీమణి సుప్రియ నగదును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, అనంతరం ప్రతి ఆలయానికి, ప్రతి మనిషి తనకున్న దానిలో సేవా గుణాన్ని అలవర్చుకొని నగదు దానం చేయాలని తెలిపారు. దైవ ఆశీస్సులు లేనిదే ఏ కార్యము కూడా సిద్ధం కాదని తెలిపారు. మానవ ప్రయత్నంతో పాటు దైవ ఆశీస్సులు కూడా ఎంతో అవసరమని తెలిపారు. అందుకే ఏ దేశంలో లేని వివిధ దేవుళ్ళ ఆలయాలు మన దేశంలో ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క రాష్ట్రంలో ఆలయాల ప్రాధాన్యత సంతరించుకున్నాయని తెలిపారు. అనంతరం ఆలయ రథోత్సవ కమిటీ నిర్వాహకులు, వేముల జయరాం రెడ్డి, ఉ క్కిసిల గోవిందు. సుప్రియ కు కృతజ్ఞతలను తెలియజేశారు.

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

25వ వార్డ్ కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్

విశాలాంధ్ర-ధర్మవరం: సచివాలయాల్లో పనిచేసే వాలంటీర్స్ సేవలు వెలకట్టలేనివని 25వ వార్డు పార్థసారధి నగర్-2 కౌన్సిలర్ మేడాపురం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పార్థసారథి నగర్-2 లోని సచివాలయం లోని 17 మంది వాలంటీర్లను ఘనంగా కౌన్సిలర్ సత్కరించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పథకాలు ప్రజల దారిన చేర్చేందుకుగాను వాలంటీర్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి 50 ఏళ్లకు ఒక వాలంటీర్ ని ఉండడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ వాలంటీర్లు అందించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే నాలుగున్నరేళ్లుగా ప్రజలకు వాలంటర్లు విశేష సేవలు అందించి మంచి మన్ననలతో పాటు మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని ఈ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టడం, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈ సచివాలయం వ్యవస్థను అనుక్షణం పరిశీలిస్తూ అభివృద్ధి పాటకు దోహదపడు తున్నారని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సాయి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల్లో 6,7,8 తరగతుల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 2024. 25 సంవత్సరానికి గాను 5, 6 ,7,8, తరగతిలకు, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చేరట కొరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని. డీఈవో మీనాక్షి, తెలిపారు. ప్రవేశ పరీక్షల కొరకు దరఖాస్తులను విద్యార్థులు మార్చి 31వ తేదీ లోపల ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీ జిల్లా ప్రధాన కేంద్రంలో ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏడీ నాగరాజు, సూపర్నెంట్ పురుషోత్తం ప్రసాద్, సీఎంఓ అబ్దుల్ మాలిక్, మురళీధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు క్యాన్సర్ నిర్ధారణ శిబిరం...

విశాలాంధ్ర-హిందూపురం : క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం నేడు, రేపు నిర్వహిస్తున్నట్లు టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి ఇటీవలే క్యాన్సర్ నిర్ధారణ చేసే అత్యాధునిక వాహనం తెప్పించారన్నారు. రెండు రోజులపాటు ఆ వాహనాన్ని నియోజకవర్గ ప్రజల కోసం తీసుకొస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యుల వద్దకు వచ్చిన రోగులకు క్యాన్సర్ అని అనుమానం వచ్చి ఉంటే, వారిని హిందూపురానికి పంపాలని కోరారు. ఈ వాహనంలో చేసే పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్నవని, అయినా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వసుంధరాదేవి ఇక్కడికి పంపుతున్నట్లు వారు తెలిపారు.

ఎడిఫై వరల్డ్ స్కూల్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగింపు..

మున్సిపల్ కమిషనర్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు ధన్యవాదాలు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అనంతపురంలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనంతపురం నగరంలో ఎడిఫై వరల్డ్ స్కూల్ ముందస్తుగా నగరంలో ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎడిఫై వరల్డ్ స్కూల్‌కు అనుమతులు లేకపోయినా డీఈఓ కి,మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన మున్సిపల్ అధికారులు శుక్ర వారం నగరంలో ఏర్పాటు చేసిన ఎడిఫై వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలను అన్ని తొల గించారు. భారీ హోర్డింగులను కూడా త్వరలో తొలగిస్తామని తెలిపారు నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఇలానే కఠినంగా చర్యలు తీసుకొని తొలగించాలని పేర్కొన్నారు..ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుళాయి స్వామి మున్సిపల్ కమిషనర్, డీఈఓకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

గుడిబండలో ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక..

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలో అర్ధాంతరంగా ఆపేసిన జ్యోతి రావ్ పూలే గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా విద్యార్థి సమస్యలపై చర్చించి నూతన ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు గుడిబండ మండల అధ్యక్షుడు గా అంజి, కార్యదర్శి గా వినోద్ కమిటీ సభ్యులు గా ఉదయ్, రుద్రేష్, పునీత్, నందీష్, గౌతమ్, రేవంత్, వినయ్, పవన్. తిప్పేస్వామి, సభ్యులు గా జిల్లా అధ్యక్షుడు ఈరేష్ అధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా గుడిబండ అధ్యక్ష, కార్యదర్శి లు మాట్లాడుతూ గుడిబండ మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, మండలంలోని విద్యార్థులందరికీ అండగా ఉంటామని తెలిపారు.గుడిబండ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే పాఠశాల అర్థంతరం గా భవన నిర్మాణము వెంటనే 2024 25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి చేసి బాలికలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 02, మార్చి 2024

అర్హులందరికీ సంక్షేమపథకాలు

విశాలాంధ్ర–శింగనమల: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి పేర్కొన్నారు,శుక్రవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అర్హులైన105 మంది మహిళలకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ! గత ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు సిఫారసు చేసిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని,నేడు మధ్యవర్తులు. దళారులు ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళల పేరిట ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతుందని, భవిష్యత్తులో వారి అవసరానికి పనికొచ్చే విధంగా బ్యాంకుల్లో రుణాలు తీసుకునేందుకు కూడా మహిళలకు అవకాశం కల్పించారన్నారు, సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ2 ఉమా. ఇంచార్జ్ తాసిల్దార్ ప్రకాష్ రావు. సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు లబ్ధిదారులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.

కదిరిలో వైసీపీని గెలిపించుకుంటాం

విశాలాంధ్ర - కదిరి : నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించటం తో పాటు ముచ్చటగా మూడోసారి జెండా ఎగరవేస్తామని జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ అలియాస్ జ్యోతక్క పేర్కొన్నారు . శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ పరిధిలోని కస్తూరిబాయ్ వీధికి చెందిన 30 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జ్యోతక్క, బిఎస్ మక్బూల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో సౌమ్యుడు, మంచి మనసున్న వ్యక్తిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థిగా ప్రకటించడం కదిరి ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మక్బూల్ లాంటి వ్యక్తి అసెంబ్లీలో అడుగుపెడితే సామాన్యులకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణానికి చెందిన వైస్సార్సీపీ చేనేత విభాగం నాయకులు ఎంసి నాగభూషణం 42వ జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన ఎంసి షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఎంసి నాగభూషణం కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంసి దంపతులు మాజీ ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాత్ రెడ్డి,జెడ్పిటిసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, కమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, వైసిపి నాయకులు అశోక్ కుమార్, మహేష్,ఓబన్న, ఏసీ ఎర్రిస్వామి, ఉల్లిగప్ప, ఓబులమ్మ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కు సన్మానం

విశాలాంధ్ర–బొమ్మనహాల్: రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులకు బొమ్మనహాల్ మండలం రంగాపురం క్యాంప్ కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శుక్రవారం సన్మానం చేసారు. రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలవ శ్రీనివాసుల ను నియమించడంతో రాయదుర్గం పట్టణంలో అయనను మర్యాద పుర్వకంగా కలిసి సన్మానించారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా పనిచేయాలని కాలవ శ్రీనివాసులు అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చలపతి, దివాకర్, గోవిందు, లక్ష్మన్న, రామాంజినేయులు, హనుమంతు, జయసింహ, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంధుల అనాధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–శింగనమల: ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత దంపెట్ల శివ జన్మదినం సందర్భంగా కురగుంట గ్రామంలో గల అంధుల అనాథ ఆశ్రమం లో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపతుల శివ అనంతరం ఆయన మాట్లాడుతూ అందుల అనాథ ఆశ్రమం లో నా పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, అనాథ బాలలకు భోజనం తినిపిస్తూ వారితో ముచ్చటి స్తూ గడిపారు, తర్వాత వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు ఫలహారాలనుఅనాథ బాలలకు అందించారు, ఈ కార్యక్రమంలో అంబికా సేవా చారిటబుల్ ట్రస్టీ లావణ్య మాధురి ఆశ్రమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర–ఉరవకొండ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిదని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీకలగురికి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని వైద్యులతో కలిసి ఆమె పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు, ఫ్యామిలీ డాక్టర్‌పై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. బీపీ, షుగర్. హిమోగ్లోబిన్, కంటి తదితర ఇతర ఆరోగ్య పరీక్షలు చేయడంతోపాటు గుర్తించిన వ్యాధుల తీవ్రతను బట్టి చికిత్స అందించాలని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా,వైద్యం తో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహితీ, ఈ ఓ ఆర్ డి సత్యబాబు, కార్యదర్శి మునాఫ్, ఎంపీటీసీ సభ్యురాలు కొత్తపల్లి సురేఖ, వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర–కొత్తచెరువు: కొత్తచెరువులోని హాజరత్ సయ్యద్ షా మస్తాన్వలి ఉరుసు మహోత్సవంలో పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి గురువారం రాత్రి పాల్గొన్నారు. ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఫకీరుల తప్పులతో చాతర్ని మస్తాన్ వలికి సమర్పించి ఈ వేడుకలు ప్రారంభించారు. మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం ద్వీపారాధన రాత్రికి కావాలి పాటలు కార్యక్రమం నిర్వహించారు. దర్గా ప్రాంతంలో రంగురంగుల విద్యుత్ ద్వీపాలతో అలంకరించారు. హిందూ, ముస్లిం సోదరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ మేనేజర్ అత్తాపూర్ రహిమాన్, జిల్లా వక్ఫుర్డ్ ఉపాధ్యక్షులు షాజహాన్ ,మైనార్టీ నాయకులు హరీష్ అహ్మద్, తయ్యబు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థికి జనసేన యువసేన మద్దతు

విశాలాంధ్ర–పెనుకొండ: పరిగి మండలం నుండి పెనుకొండ టిడిపి కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ శివ. మరియు నాయకులు ఆధ్వర్యంలో జనసేన యువసేన నాయకులుపెద్ద ఎత్తున తరలివచ్చి సవితమ్మ కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శివ మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మని నారా చంద్రబాబు నాయుడు నియమించడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెనుకొండలో సవితమ్మని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని సవితమ్మ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుం టుంది సవితమ్మ పెనుకొండలో అన్న క్యాంటీన్ నిర్వహించి అన్నపూర్ణేషుగా పేరు పొందిందని టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ ని గెలిపించి పెనుకొండ కోటలో టిడిపి జనసేన జెండాలు ఎగరేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పరిగి మండల నాయకులు..హనుమంతు...విష్ణు కుమార్. చంద్రశేఖర్. రామం జినప్ప,నరేష్, చంద్రశేఖర్, శివశంకర్, భాస్కర్, నారాయణస్వామి, బాలు.,మూర్తి, శ్రీరామ్,వీర మహిళ కావేరి, శ్రీదేవి, జనసేన సైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర–ఎన్‌పికుంట: మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన రంజాన్ వలి (38) అనే వ్యక్తి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. పనులు ముగించు కొని ఇంటికి వస్తున్న సమయంలో రంజాన్ వలి ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాలని వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ఉపసర్పంచ్ ఈశ్వర రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగిరెడ్డి లో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబ రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే వర్క్ షాపులు

విశాలాంధ్ర - రాప్తాడు : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రతిభను వెలికితీయడానికి వర్క్ షాపులు నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్ వీ.బీ.ఆర్. శర్మ తెలిపారు. హంపాపురం సమీపంలోని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఇన్నొవేషన్ సెల్ విభాగం ఆధ్వర్యం లో ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ ఇన్నోవేషన్ తో కెరీర్ అవకాశాలు అనే అంశంపై శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించారు. చదువుతోపాటు నూతన ఆవిష్కరణలపై పరిశోధనలు చేయడం వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఎక్కువగా దొరికే అవకాశాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు కూడా చేసే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. అనంతపురం లోని రైపెర్ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం పోటీలలో ఎస్వీఐటీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ వెన్నెపూస రవింద్ర రెడ్డి, ఎండీ వెన్నపూస రమాకాంత్ రెడ్డి, సీ.ఈ.ఓ ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయభాస్కర్,ఇన్స్టిట్యూట్ ఇన్నొవేషన్ సెల్ కన్వీనర్ డాక్టర్‌నెల్లూరుకార్తికేయన్,కమిటీసభ్యులు,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ సేవలోగర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర–పెనుకొండ : ప్రభుత్వ ఆస్పత్రికి వివిధ గ్రామాల నుండి వైద్య పరీక్షల కొరకు హాస్పిటల్‌కు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు అనారోగ్యంతో వచ్చిన వారికి మరియు ఆరోగ్య కార్యకర్తలకు నారాయణ సేవలో భాగంగా శుక్రవారం 120 మందికి అన్నదానం వాటర్ పాకెట్లను అందజేసినారు,ఈ కార్యక్రమమునకు సావిత్రమ్మ టీచర్ సహకరించి, సేవలో పాల్గొన్నారు, వీరి సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తాలూకా సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు శంకర్ తెలిపారు.

హవ్వ... ఓకే ప్లాటు... ఇద్దరికి పట్టాలు

డబ్బులు ఇస్తే దేనికైనా తెగిస్తాం....అధికారుల వైఖరి

విశాలాంధ్ర - పామిడి : మండల కేంద్రం పామిడిలోని జగనన్న కాలనీలో ఒకే స్థలాన్ని ఇద్దరికి పట్టాలు ఇచ్చిన రెవెన్యూ అధికారుల వైఖరి శుక్రవారం వెలుగులోకి వచ్చింది.నవరత్నాల్లో భాగంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మంతటా జగనన్న కాలనీలు నిర్మిస్తున్నారు. పామిడి రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ముచ్చటగా ఒకే ప్లాటును ఇద్దరు కి పట్టాలు పంపిణీ చేశారు. ఇల్లు నిర్మాణం కోసం 179ప్లాటును రమణమ్మ భర్తవెంకటేషుకు, 22/02/2020 లొ మరియు. సరస్వతిభర్త గోపాల్ లపేరుతో2022 సంవత్సరంలో గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.మంచి దినాలు వున్నాయని ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ ఏర్పాట్లకు స్థలం దగ్గరకు పోగా ఆస్థలంలో రమణమ్మ అను ఆమె హౌసింగ్ స్కీం క్రింద ఇల్లు మంజూరు చేయించి తీరు మట్టంకు గోడలు నిర్మాణం జరిగింది. రెండు బిల్లులు కూడా తీసుకుంది స్థానిక సచివాలయంలో సరస్వతి పేరిట రిజిస్టర్ కావడంతో ఆ ప్లాటు నాదంటే నాదని డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఇరువురు రెవెన్యూ అధికారులపైన ఎమ్మెల్యే పైన ఆగ్రహం ఆవేదన వ్యక్తంచేస్తూ సొంత ఇంటికళను గల్లంతైందని కన్నీరు మున్నీరుగా విలపించారు.జిల్లా అధికారులు వీరిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

దేవాలయం నిర్మాణంకు భూమి పూజ

విశాలాంధ్ర–లేపాక్షి: మండలం పరిధిలోని పులమతి పంచాయితీ చెందిన ఏకలవ్య నగర్ లో ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు కేవి.శంఖరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కాటేరమ్మ దేవాలయం నిర్మాణంకు భూమి పూజ చేసారు. సర్వేనెంబర్ 19/6బి లో ప్రభుత్వం ఇంటి స్థలంకు కేటాయించారని,అందులో భాగంగా ఓపెన్ స్థలంలో ఆలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుం దని ఎరుకలంతా ఐకమత్యంగా దేవాలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున పూనుకున్నామన్నారు కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఏకలవ్య నగర్ వాసులు వెంకటేష్, మునిరాజ్, నరసప్ప, సుంకలమ్మ, ఆటో వెంకటేష్,ఎల్లమ్మ, శివ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏడి వరల్డ్ స్కూల్ పై చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర– జెఎన్టియుఏ: అనంతపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన ఏడి వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలపై శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుళాయి స్వామి ఏడి వరల్డ్ స్కూల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పట్ల మున్సిపల్ కమిషనర్, డీఈవో కు వినతి పత్రం ఇవ్వడంతో చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారీ హోల్డింగ్ కూడా తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

విద్యార్థులు ఆర్థిక స్థితిగతుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఆర్థిక అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక పదవినోదం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్‌లో జరిగే అన్ని పోటీల్లో ముందుండి పాల్గొనాలని ఎల్డీఎం సత్యరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి, వాణిజ్యం మరియు నిర్వహణ శాస్త్ర విభాగం, కెనరా బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన ఆర్థిక అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆర్థిక పదవినోదం పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసీఆర్ దివాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ... కళాశాలలో విద్యతో పాటుగా వివిధ రకాల పోటీల్లో పాల్గొని రాజకీయ, ఆర్థిక స్థితిగతుల పట్ల అవగాహన పెంపొందించుకుని జీవితంలో స్థిరపడాలని సూచించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యరాజ్ మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా నాలుగు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రెండు కన్సోలేషన్ బహుమతులను కూడా ప్రిన్సిపాల్, ఎల్డిఎం, తదితరులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ జి.రంగనాథ్, డా.మల్లికార్జున్ మరియు మురళీ మాధవ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఆదినారాయణ రెడ్డి

ముగిసిన మాజీ జడ్పిటిసి అంతక్రియలు

విశాలాంధ్ర–లేపాక్షి : ఆవిర్భావం నుండి అహర్నిశలు కృషి చేస్తూ తనతో పాటు నడిచిన ప్రతి ఒక్కరికి పార్టీ ద్వారా ప్రభుత్వాల ద్వారా లబ్ది చేకూరిచి గ్రామీణ ప్రాంతాలలో తనకంటూ ఒక పేరును నిలుపుకున్న గొప్ప నాయకుడు ఆదినారాయణ రెడ్డిని టిడిపి నాయకులు కొనియాడారు.. గురువారం సాయంత్రం ఆయన మరణ వార్త విన్న నాయకులు పెద్ద ఎత్తున ఇంటి వద్దకు చేరుకుని నివాళులర్పించి. ఆయన పార్థివ దేహం పై తెలుగుదేశం జెండాను ఉంచి పార్టీ తరపున ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన వ్యవసాయ పొలంలో అంతక్రియలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు సూర్య ప్రకాష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరివరం కిష్టప్ప, ఆవుల రెడ్డి, ఆనంద్ టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర–గోరంట్ల: పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దారు అక్బల్ బాషా తనిఖీలు నిర్వహించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఇప్పటికే సిద్ధం చేశామని ఆయన తెలిపారు, మండలం లోని గౌనివారి పల్లి, సీనంపల్లి, చలమయ్య గారి పల్లి, కొండాపురం,కమ్మల వాండ్ల పల్లి, జక్కసముద్రం, వానవోలు పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాల నిర్వహించే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పరిశీలించారు.తాహసిల్దార్‌తో పాటు రెవిన్యూసిబ్బంది సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

చోళ సముద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర–లేపాక్షి:మండలంలోని బిసలమానేపల్లి, చోళ సముద్రం పంచాయితీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త దీపికాతో పాటు ఎంపీపీ వెంకటరత్నమ్మ జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వలంటీర్లు శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ది వివరాలను వివరిస్తు ముందుకు సాగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మీకు చేరుతున్నాయా లేదా రాకపోతే ఎందుకు రాలేదని వలంటీర్లను అధికారులను అడిగి తెలుసుకుని వారికి అందేవిధంగా చూడాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా సమన్వయ కర్త మాట్లాడుతు హిందూపురం ఎమ్మెల్యే బాలక్రిష్ణ ఏనాడైనా ఈ విధంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను పట్టించుకోలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపిపి లీలావతి, ఎంపిటిసి సభ్యురాలు బాగ్యమ్మ, మండల అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్, కోఆప్షన్ సభ్యులు బషీర్,సర్పంచ్లు ఆదినారాయణ,అశ్వత్తనారాయణ.మంజునాథ్.స్థానిక నాయకులు మోహన్, శ్రీనివాసులు, శ్రీరాములు,చంద్ర,మంజునాథ్. పాల్గొన్నారు.

ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్

విశాలాంధ్ర–రాప్తాడు: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓసి, బీసీలకు రూ. 150, ఎస్సీ, ఎస్టీలకు రూ. 75 దరఖాస్తు ఫీజు చెల్లించాలన్నారు. ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అర్హత పరీక్షలో భాగంగా ఓసి, బీసీలకు పాస్ మార్కులు 35, ఎస్సీ ఎస్టీ కనీసం 30 మార్కులు సాధించాలన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు రిజర్వేషన్, ప్రకారంగా సీట్లు భర్తీ చేస్తామన్నారు.

ఘనంగా చౌడేశ్వరి విగ్రహ పునఃప్రతిష్ట

విశాలాంధ్ర - యాడికి : యాడికి మండల కేంద్రం సంత మార్కెట్ లోని నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి ఆలయములో చౌడేశ్వరి దేవి విగ్రహ పునః ప్రతిష్ట, మరియు ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమము శుక్రవారం తొగట వీర క్షత్రియుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణానికి దాదాపుగా 11 సంవత్సరాల సమయం పట్టిందని వీటి నిర్మాణ వ్యయం దాదాపు నాలుగు కోట్లు అయిందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం వేలాదిమంది భక్తులందరికీ ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బాల రమేష్ బాబు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, వేలూరు రంగయ్య తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటరా మిరెడ్డి, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అపుకు నాగరాజు,గొడ్డుమర్రి రామమోహన్,మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి,సోషల్ మీడియా మండల కన్వీనర్ పఠాన్ ఫరూక్, పెద్దరాజు, ఆలయ నిర్మాణ సహాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.